# రూ.4లక్షలతో ఆలమూరు జూనియర్ కాలేజీ విద్యార్థినులకు ఉచిత ఆటో సౌకర్యం

రవాణా సౌకర్యార్థం రూ.4లక్షలు అందించిన ఆలమూరు ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వంటిపల్లి పాపారావు
రాష్ట్రంలోనే తొలిసారిగా ప్రభుత్వ కళాశాల విద్యార్థినులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తున్న కళాశాలగా ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు గుర్తింపు



**ఆలమూరు, జూన్ 11(మీ వార్త ప్రతినిధి )** ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యనభ్యసించే విద్యార్థినుల సౌకర్యార్థం వారి, వారి గ్రామాల నుంచి కళాశాల వరకు ఉచిత రవాణా సౌకర్యాన్ని ఈ విద్యాసంవత్సరం నుంచి ఆలమూరు ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ కల్పించనుంది. ఆలమూరు ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వంటిపల్లి పాపారావు అందించిన రూ.4లక్షలతో అంగర, వెదురుమూడి,సంధిపూడి, పెదపల్ల, పినపళ్ళ మొదలైన గ్రామాల నుంచి, నర్సిపూడి నుంచి కొత్తూరు సెంటర్ వరకు ఉన్న గ్రామాల నుంచి ఆటోలు ఏర్పాటు చేసినట్లు ట్రస్ట్ జాయింట్ సెక్రటరీ గారపాటి త్రిమూర్తులు తెలిపారు. ప్రతిరోజు ఉదయం ఆయా గ్రామాల నుంచి విద్యార్థినులను కళాశాలకు తీసుకురావడం, సాయంత్రం కళాశాల నుంచి వారి వారి గృహాల వద్దకు క్షేమంగా విద్యార్థులను చేర్చడానికి ఈ ఏర్పాటు చేసినట్లు చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తెలిపారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినుల కోసం ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ఏర్పాటు చేసిన కళాశాలగా ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల చరిత్రలో నిలుస్తుందని ప్రిన్సిపాల్ నల్లమిల్లి సురేష్ రెడ్డి అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విద్యార్థుల తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. దాత వంటిపల్లి పాపారావును పలువురు అభినందించారు.

# రౌతులపూడి మండలంలో కాకినాడ జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు.



క్షేత్రస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి పనుల విస్తృత పరిశీలన.. రౌతులపూడి మండలంలో గురువారం కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎస్.హరేంధిర ప్రసాద్ క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా మండలంలో విస్తృతంగా పర్యటించారు. శృంగవరం గ్రామంలో రైతులు యామల నాగరాజు, యామల ఆనంద్ సాగు చేస్తున్న పామాయిల్ తోటలను సందర్శించి, రైతులతో నేరుగా ముఖాముఖి మాట్లాడి పంట దిగుబడి, యాజమాన్య పద్ధతులు, ప్రభుత్వ అందిస్తున్న ప్రోత్సాహం వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రౌతులపూడి గ్రామంలో జరుగుతున్న భూముల రీ-సర్వే పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులతో మాట్లాడి, రీ-సర్వే ప్రక్రియలో వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రభుత్వం నుంచి అందుతున్న సేవలు, భూ సమస్యల పరిష్కారంపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు.
మల్లంపేట గ్రామం లో ఎర్రయ్య చెరువులో చేపట్టిన 'జలధార - జలహారతి' పనులను స్వయంగా పరిశీలించారు. రౌతులపూడి మండలానికి సంబంధించి జలధార - జలహారతి కార్యక్రమం కింద మంజూరైన పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో చర్చించి, పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం రాఘవపట్నం స్వర్ణ గ్రామ కార్యాలయంలో మండల స్థాయిలో నిర్వహించిన "ఒక నెల - ఒక గ్రామం - నాలుగు సందర్శనలు" కార్యక్రమానికి కలెక్టర్ హరేంధిర ప్రసాద్ హాజరయ్యారు. స్వర్ణ గ్రామ కార్యాలయంలోని సిబ్బంది హాజరును, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా ఇప్పటివరకు అందిన అర్జీలు, వాటి పరిష్కార ప్రగతిని ఆయన నిశితంగా పరిశీలించారు. గ్రామంలో తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణతో పాటు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'వాట్సప్ గవర్నెన్స్' సేవలు, ఇతర ప్రాధాన్యత కార్యక్రమాల అమలు తీరుపై జిల్లా కలెక్టర్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు, సేవలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. మండల అధికారులు, స్వర్ణ గ్రామ కార్యాలయ సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, పారిశు ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. భూ సమస్యల పరిష్కారానికి రీ-సర్వే పనులు ఎంతో దోహదపడతాయని, రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమైన వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు మరింత పారదర్శకంగా, వేగంగా సేవలు అందించేందుకు సిబ్బంది.. ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు "ఒక నెల - ఒక గ్రామం - నాలుగు సందర్శనలు కార్యక్రమాన్ని మండలస్థాయిలో ప్రతి గురువారం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో అందిన అర్జీల పరిష్కారానికి అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రౌతులపూడి మండల తహశీల్దార్ ఎస్.వి. నరేష్, ఎంపీడీవో జి శివరామకృష్ణయ్య, ఇతర శాఖల మండల స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అధికారులు తహసిల్దార్ ఎస్ వెంకట నరేష్, మండల అభివృద్ధి అధికారి జి. శివరామకృష్ణయ్య, రెవెన్యూ సిబ్బంది కార్యాలయ సిబ్బంది ఆయన వెంట ఉన్నారు.

## జనసేన పార్టీ జనరల్ సెక్రటరీ మరియు ఎమ్మెల్సీ అయిన నాగబాబు ని కలిసిన

కృష్ణాజిల్లా జనరల్ సెక్రటరీ బత్తిన హరీ రామ్



**ఆంధ్రప్రదేశ్ జూన్ 11(మీ వార్త ప్రతినిధి)** పార్టీ అధిష్టానం పిలుపు మేరకు జనసేన పార్టీ జనరల్ సెక్రటరీ మరియు ఎమ్మెల్సీ అయిన నాగబాబు ని కలిసిన పెడన నియోజవర్గ నాయకులు మరియు కృష్ణాజిల్లా జనరల్ సెక్రటరీ బత్తిన హరీ రామ్ ,ఈ సందర్భంగా మేము చేసిన ఆమరణ నిరాహార దీక్షకు కారణాలు, ఫలితాలు పంచాయితీలకి నష్టం ఎలా వాటిల్లుతుంది, ఆదాయం ఎలా వస్తుంది, దేవాలయ భూములలో జరిగే అక్రమాలు ఏమిటి అధికారుల తీరు ఎలాఉంది అనేది సవివరంగా వివరించడం జరిగింది. ఈ సందర్భంగా నాగబాబు మొదట విస్తుపోయి తర్వాత స్పందిస్తూ పంచాయతీలకు రావాల్సిన ఆదాయాలను కోల్పోవడానికి ఎటువంటి తావు ఇవ్వకూడదు అని పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారుల ద్వారా తగిన విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఇంకా కృష్ణాజిల్లా మరియు పెడన నియోజకవర్గం లోని జనసేన పార్టీ పరిస్థితులను అడిగి మా నుండి పూర్తి వివరాలను తీసుకోవడం జరిగింది.

## బీసీ కులాలన్నింటికీ సమన్యాయం జరగాలి.ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం, జూన్ 11 (మీ వార్త ప్రతినిధి)** ప్రస్తుతం అమలవుతున్న రిజర్వేషన్ విధానంలో బీసీ కులాల్లో కొందరికే న్యాయం జరుగుతుందని,అన్ని కులాలకు న్యాయం జరిగే విధంగా బీసీ డెడికేషన్ కమిషన్ కృషి చేయాలని శాసనసభ్యులు,రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం పురపాలక సంఘ కార్యాలయంలో బీసీ డెడికేషన్ కమిషన్ సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించి దశాబ్దాలు గడిచినా ఆయా వర్గాలకు చెందిన ప్రజలకు నిజంగా న్యాయం జరుగుతుందో లేదో ఆలోచించాలన్నారు. అన్ని కులాల్లోనూ పేద ప్రజలు ఉన్నారని,వారికి న్యాయం చేసే విధంగా ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల్లో కూడా ధనవంతులకే రిజర్వేషన్ ఫలాలు అందడం సరికాదని అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై డెడికేషన్ కమిషన్ సమగ్ర అధ్యయనం చేసి, అన్ని కులాలకు సమాన న్యాయం జరిగే విధంగా ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ, బీజేపీ రాష్ట్ర నాయకురాలు భోగి రెడ్డి ఆదిలక్ష్మి,బీసీ డెడికేషన్ కమిషన్ సభ్యులు,మున్సిపల్ కమిషనర్ ఎం. యేసుబాబు, జనసేన పెంటపాడు మండల అధ్యక్షుడు పుల్లా బాబి,పాలూరి వెంకటేశ్వరావు, గట్టెం సింధు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పారదర్శక పరిపాలనకు కట్టుబడి పనిచేయడం మా బాధ్యత తహసీల్దార్ కందుల కుశరాజు

నూతన తహసీల్దార్ కందుల కుశరాజుకు కొనసీమ ఆలమూరు మండల ప్రెస్ క్లబ్ ఘన సన్మానం



**ఆలమూరు, జూన్ 11(మీ వార్త ప్రతినిధి )** డా బిఆర్ అంబేత్కర్ కొనసీమ జిల్లా,కొత్తపేట నియోజక వర్గం కొనసీమ ఆలమూరు మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నూతనంగా ఆలమూరు మండల తహసీల్దార్గా బాధ్యతలు చేపట్టిన కందుల కుశరాజును సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సాలువ కప్పి,మెమంటో అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు పరిచయం చేసుకొంటూ, ఆలమూరు మండలంలో కొనసీమ ఆలమూరు మండల ప్రెస్ క్లబ్ తక్కువ సమయం లో ఏర్పడి అందరి మన్ననలు పొందుతు ప్రభుత్వానికి -- ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందని తెలిపారు. ప్రజా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా పాత్ర కీలకమని తాము అదే బాధ్యతగా వ్యవహరిస్తున్నాము అని పేర్కొన్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ సభ్యులను ఉద్దేశించి తహసీల్దార్ కందుల కుశరాజు మాట్లాడుతూ, మండల ప్రజలకు పారదర్శకంగా, జవాబుదారీతనంతో కూడిన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అందుబాటులో ఉంటారని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా పరిపాలన అందించడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు మీడియా సహకారం కూడా అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొనసీమ ఆలమూరు మండల ప్రెస్ క్లబ్ సభ్యులు, గంట మధు,సురేష్ గౌడ్,ఉన్నమట్ల నాగ శివ,గోపాల కృష్ణ,ఎర్రంశెట్టి ఏసుదాసు,రామారావు,ప్రభాత్ తది తరులు పాల్గొన్నారు.

## ప్రపంచబాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ చేసిన..

కరీంనగర్ రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ షర్మిల..



**చిగురుమామిడి జూన్ 11 ( మీ వార్త ప్రతినిధి):** కరీంనగర్ కలెక్టరేట్ లోని ఆర్డీవో కార్యాలయంలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ మరియు బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్ రూపొందించిన జూన్ 12 ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ కరీంనగర్ రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ షర్మిల చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది కరీంనగర్ రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ షర్మిల ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలిద్దామని ఆమె అన్నారు బాల్య వివాహాలు నిర్మూలిద్దామని పేర్కొన్నారు బాలల చే ఎవరైనా పని చేసినట్లయితే టోలి ఫ్రీ నెంబర్ 1098కు సమాచారం అందించాలని వారు తెలిపారు బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్ గారు మాట్లాడుతూ బడి వీడిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆయన తల్లిదండ్రులు కోరారు గత రెండు దశాబ్దాలుగా బాలల హక్కుల కోసం ఎంత గాను రాష్ట్రవ్యాప్తంగా కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు రాష్ట్రవ్యాప్తంగా మా బాలల హక్కుల ప్రజా వేదిక ఆధ్వర్యంలో నేడు ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం ప్రజలను చైతన్యం చేసేందుకు అన్ని జిల్లా కేంద్రాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు నల్లల కనకరాజు కరీంనగర్ జిల్లా బాలల హక్కుల ప్రజా వేదిక సంకల్ప సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై బూత్ స్థాయి అధికారులకు శిక్షణ.



**తాళ్లపూడి జూన్ 11 (మీ వార్తా ప్రతినిధి)** : ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై తాళ్లపూడి మండల బూత్ స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో జరిగిన ఈ శిక్షణా కార్యక్రమానికి కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, పక్కాగా నిర్వహించాలని బూత్ స్థాయి అధికారులకు సూచించారు. 18 ఏళ్లు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటర్లుగా నమోదు చేయాలని, మరణించిన వారి పేర్లు, ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఉన్న ఓట్లు తొలగించాలని ఆదేశించారు. ఇంటింటి సర్వే ద్వారా క్షేత్రస్థాయిలో సమాచారం సేకరించి దోషరహిత జాబితా తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఎన్నికల విభాగ సిబ్బంది, తాళ్లపూడి మండల బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## తాడేపల్లిగూడెం ను క్రికెట్ హబ్‌గా తీర్చిదిద్దుతాం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్




**తాడేపల్లిగూడెం, జూన్ 10 (మీ వార్త ప్రతినిధి)** తాడేపల్లిగూడెంలో క్రికెట్ అభివృద్ధికి కృషి చేయడంతోపాటు క్రీడాకారులకు అవసరమైన సదుపాయాలు కల్పించి తాడేపల్లిగూడెం ను క్రీడా హబ్ గా తీర్చిదిద్దుతామని శాసన సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.స్థానిక ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం క్యాంపస్ వద్ద క్రికెట్ స్టేడియంలో నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర క్రికెట్ ఓపెన్ టోర్నమెంట్ విజేతలకు బహుమతి ప్రదానోత్సవం గురువారం జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐపీఎల్, ఏపీఎల్ స్థాయిలో తాడేపల్లిగూడెంలో క్రికెట్ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ లక్ష్యం నెరవేరడానికి దాతలు సహకరించాలని కోరారు.లోటస్ స్కూల్ తరఫున జరిగే టోర్నమెంట్‌కు తన వంతుగా రూ.లక్ష విరాళం ప్రకటించారు. నామమాత్రంగా కాకుండా ఏడాదికి 6 టోర్నమెంట్లు జరిగే విధంగా కృషి చేయాలని నిర్వాహకులకు సూచించారు.నన్నయ క్యాంపస్ వద్ద క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేసి క్రీడాకారులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఈ టోర్నమెంట్‌లో రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి 40 జట్లు పాల్గొనడం అభినందనీయమని కొనియాడారు. తాడేపల్లిగూడెంను క్రికెట్ హబ్‌గా తయారు చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ యువ నాయకుడు బొలిశెట్టి రాజేష్,చాపల రమేష్,నేలపాల దినేష్ యాదవ్, పాలూరి వెంకటేశ్వరావు,వాడపల్లి సుబ్బరాజు,కాళ్ల గోపికృష్ణ, రామ్-లక్ష్మణ్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## 9 కిలోమీటర్లు నడిచివెళ్లి గిరిజనులకు వైద్య సేవలు.

కర్రిగుడ గ్రామంలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్.





**అనంతగిరి, జూన్ 11 ( మీ వార్త )** అనంతగిరి మండలంలోని లంగుపర్తి పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ పి.మంజు భార్గవి నేతృత్వంలోని వైద్య బృందం గుమ్మ గ్రామం నుండి సుమారు 9 కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించి గుమ్మ పంచాయతీ కర్రిగుడ గ్రామంలో గురువారం ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు.రవాణా సౌకర్యం లేని ఈ మారుమూల గ్రామంలో మొత్తం 41 మందికి బీపీ,షుగర్ పరీక్షలు చేసి ఉచిత మందులు పంపిణీ చేశారు.ఓ ఫిట్స్ రోగికి ప్రత్యేకంగా ఉచిత మందులు అందజేశారు.గర్భాశయ క్యాన్సర్ నివారణకు శుక్రవారం (రేపు) లంగుపర్తి పీహెచ్‌సీలో జరిగే హెచ్‌పీవీ వ్యాక్సినేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని,వర్షాకాలం నేపథ్యంలో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా డాక్టర్ భార్గవి అవగాహన కల్పించారు.కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ లు పైడితల్లి,నారాయణరావు,ఎం ఎల్ హెచ్ పి సాయి ప్రసన్న,ఏఎన్ఎంలు లీలావతి,పద్మ, సుశీల,రోజా ఆశా కార్యకర్తలు జ్యోతి సత్యవతి దేవుడమ్మ గ్రామ పెద్ద మనుషులు గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీ విత్తనాల పంపిణీ.



**అనంతగిరి,జూన్ 11 ( మీ వార్త )** అనంతగిరి మండలంలోని కొండిబ,ఎగువశోభ పంచాయితీల రైతు సేవా కేంద్రాలలో రైతులకు సబ్సిడీ వరి,చోడి (సోలు) విత్తనాలను పంపిణీ చేశారు.కొండిబలో వ్యవసాయ సహాయకురాలు ఉష ఆధ్వర్యంలో 1121, ఆర్జీఎల్ వరి విత్తనాలను గ్రామ పెద్దల సమక్షంలో అందజేశారు.ఎగువశోభలో అసిస్టెంట్ అరుణ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు చిట్టం మురళి పాల్గొని విత్తనాలు పంపిణీ చేశారు.రైతులు ఆధునిక పద్ధతుల్లో సాగు చేసి అధిక దిగుబడులు సాధించాలని మురళి సూచించారు.ఆర్బీకేల్లో విత్తనాలు అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు.

## ఆటిజం లోపం కాదు ప్రత్యేకత, ప్రభుత్వ పథకాలతో దివ్యాంగుల బంగారు భవిష్యత్తుకు బాటలు

జిల్లా సమగ్ర శిక్ష ఏపీసీ పి. శ్యాంసుందర్



**భీమవరం, జూన్ 10 (మీ వార్త ప్రతినిధి)** ఆటిజం అనేది ఒక వ్యాధి కాదు, అది మెదడు పనితీరులో ఒక ప్రత్యేకత అని ఆటిజం పిల్లలకు మనం తోడుగా నిలబడి,సరైన శిక్షణ ఇస్తే వాళ్లు సాధించలేనిది ఏమీ లేదు" అని పశ్చిమగోదావరి జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పి. శ్యాంసుందర్ అన్నారు.భీమవరం ప్రభుత్వ బడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఆయన ఆటిజం ప్రాముఖ్యతను వివరించారు. దివ్యాంగుల పిల్లల కోసం ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని తల్లిదండ్రులకు వివరించారు.ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ ఉన్న పిల్లలు సామాజికంగా మాట్లాడటంలో, కంటి సంబంధం పెట్టుకోవడంలో ఇబ్బంది పడతారు. కానీ వారికి అసాధారణమైన జ్ఞాపకశక్తి, గణితం, చిత్రలేఖనం, సంగీతం వంటి రంగాల్లో ప్రతిభ ఉంటుంది. "వాళ్లను 'వేరుగా' చూడకుండా 'ప్రత్యేకంగా' చూడండి. ఎర్లీ ఇంటర్వెన్షన్, ప్రేమ, సహనం ఉంటే వాళ్లు సమాజంలో గొప్ప స్థానం సంపాదిస్తారు" అని శ్యాంసుందర్ వివరించారు.బిడ్డ చదువుకు డబ్బు అడ్డురాకుండా 5 రకాల అలవెన్సులు ఇస్తున్నామని తెలిపారు.స్కూలు రాకపోకల కోసం ప్రతినెలా నగదు ప్రోత్సాహం,బిడ్డను వెంట తీసుకొచ్చే తల్లిదండ్రులకు లేదా సహాయకుడికి సహాయం,దివ్యాంగ బాలికలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక స్టైఫండ్ కల్పన,తీవ్ర స్థాయి దివ్యాంగత్వం ఉన్న 190 మంది పిల్లలకు ఇంటి వద్దే టీచర్ వచ్చి బోధించే సదుపాయం తోపాటు స్టైఫండ్,దృష్టి లోపం ఉన్న పిల్లలకు పరీక్షల్లో పాఠాలు చదివి రాసే వ్యక్తి సహాయం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.బిడ్డ స్వతంత్రంగా బతికేందుకు అవసరమైన 8 రకాల పరికరాలైన వినికిడి యంత్రాలు,ట్రై సైకిళ్లు, వీల్ చైర్లు,సీపీ చైర్లు,బ్రెయిలీ కిట్లు,మానసిక వికలాంగుల కోసం ఎంఆర్ కిట్లు,రోలేటర్లు,సంక కర్రలు ఉచితంగా అందజేస్తున్నామన్నారు.డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం ద్వారా పౌష్టికాహారం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ల ద్వారా పుస్తకాలు, యూనిఫాం, బూట్లు ఉచితంగా అందిస్తున్నారన్నారు.జిల్లా వ్యాప్తంగా దివ్యాంగుల పిల్లల కోసం బలమైన నెట్‌వర్క్ ఉందని తెలిపారు.19 భవిత కేంద్రాల్లో స్పీచ్ థెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ, ఫిజియోథెరపీ సేవలు ఉచితంగా అందిస్తున్నరన్నారు.ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులు 38 మంది,స్కూల్ అసిస్టెంట్లు 22 మంది,పిల్లలకు వ్యక్తిగత సహాయం కోసం ఫిజియోథెరపిస్టులు 7 మంది ప్రత్యేకంగా పనిచేస్తున్నారు. శారీరక వైకల్యం ఉన్న పిల్లలకు ఆటిజం పిల్లల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఈ విద్యా సంవత్సరం జిల్లాలో 5 కొత్త ఆటిజం ప్రత్యేక సెంటర్లు ప్రారంభించబోతున్నామని ఏపీసీ ప్రకటించారు.సాధారణ పిల్లలతో సమానంగా దివ్యాంగుల పిల్లలు ఎదగాలన్నదే సమగ్ర శిక్ష ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.దివ్యాంగుల పిల్లల్లో ప్రతిభను గుర్తించి,ప్రోత్సహించి శిక్షణ ఇచ్చినట్లయితే వారు అద్భుతాలు సృష్టిస్తారన్నారు. దివ్యాంగుల పిల్లల అభివృద్ధికి తల్లిదండ్రుల పాత్ర అత్యంత ప్రాముఖ్యం" అని శ్యాంసుందర్ ఉద్ఘాటించారు.ఈ అవకాశాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకొని దివ్యాంగ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.దివ్యాంగుల పిల్లలను వెంటనే సమీప ప్రభుత్వ బడిలో చేర్పించి,మీ మండలంలోని భవిత కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.

## విలువల బడుల్లో వేసవి శిబిరాలు ముగింపు



**కుందుర్పి జూన్ 11 మీ వార్తా ప్రతినిధి** సమాజా క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న విలువల బడుల్లో విలువలబడి వేసవి శిబిరాల ముగింపు కార్యక్రమం ఈరోజు ఘనంగా జరిగింది. మే మూడవ తేదీ నుంచి ప్రారంభమై 40 రోజుల పాటు జరిగిన ఈ వేసవి శిబిరాల్లో పిల్లలకు తెలుగు, ఇంగ్లీష్, హిందీలో భాషా నైపుణ్యాలను, గణిత చతుర్విధ ప్రక్రియలను నేర్పిస్తూ క్రీడల్లో భాగంగా కబడ్డీ, కోకో ఆటల్లో నైపుణ్యత సాధించే విధంగా పిల్లలను ఉత్సాహపరిస్తూ జానపద కళలైన కోలాటం, చెక్కభజన నేర్పించడం జరిగింది. ఈ విలువల బడి వేసవి శిబిరాలకు సహకరించిన సేవ్ ఎన్విరాన్మెంట్ సేవ్ పబ్లిక్ స్కూల్ వ్యవస్థాపకులైన విజయభాస్కర్ రెడ్డి కి విలువల బడులకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ట్రస్ట్ వ్యవస్థాపకులైన లెనిన్ బాబు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ముగింపు కార్యక్రమంలో విలువలబడి ఉపాధ్యాయులు నింగప్ప, నాగరాజు, అనిత, దిలీప్, రఘువరన్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ఎమ్మెల్యే ధ్యేయం ధర్మతేజ





**కళ్యాణదుర్గం జూన్ 11 మీ వార్తా ప్రతినిధి** కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని సమస్యలతో వచ్చే ప్రజల కోసం అనునిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆదేశాలతో పనిచేస్తున్న టిడిపి నాయకుడు దేవినేని ధర్మతేజ ప్రజా వేదిక నందు సమస్యలతో వచ్చే వారి నుంచి వినతులు స్వీకరిస్తూ సంబంధిత అధికారులకు వాటిని పంపి సమస్య పరిష్కారం కోసం వెంటనే పనిచేస్తున్నారు.

## తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్ష శిబిరం



**తాడేపల్లిగూడెం, జూన్ 11 (మీ వార్త ప్రతినిధి)** పారిశుధ్య సిబ్బంది కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని తాడేపల్లిగూడెం పురపాలక సంఘం కమిషనర్ ఎం. యేసుబాబు అన్నారు.పురపాలక సంఘం ఆవరణలో డా.అగర్వాల్ కంటి ఆసుపత్రి వైద్యం బృందంచే గురువారం ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు.కమిషనర్ యేసుబాబు శిబిరాన్ని ప్రారంభించి,సిబ్బందికి కంటి సమస్యలపై అవగాహన కల్పించారు.వైద్యులు కంటి చూపు పరీక్షలు చేసి,అవసరమైన వారికి ఉచిత మందులు,కళ్లద్దాలు పంపిణీ చేశారు.రోడ్లపై,చెత్త సేకరణలో విధులు నిర్వర్తించే పారిశుధ్య సిబ్బంది కంటి ఆరోగ్యం రక్షించడం ముఖ్యమని కమిషనర్ తెలిపారు.వారి సంక్షేమం కోసం ఇలాంటి వైద్య శిబిరాలను భవిష్యత్తులోనూ నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.ఈ శిబిరంలో 100 మందికి పైగా పారిశుధ్య సిబ్బంది పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో పురపాలక సంఘం మేనేజర్ రవి సుధాకర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ మాత్రేనమః జై పైడమ్మ ఆలయం లో లక్ష్మీ కుబేర పాశుపతి హోమం



**పెడన జూన్ 11(మీ వార్త ప్రతినిధి)** పెడనపట్టణ ప్రజలకు భక్తులకు శ్రీ పైడమ్మ అమ్మవారి దేవస్థానం ముఖ్య ఆహ్వానం.పెడనపట్టణ పురరాణి కొలిచిన వారికి కొంగుబంగారమై వీరాజిల్లుతున్న పట్టణ గ్రామ దేవత శ్రీశ్రీ పైడమ్మఅమ్మవారి దేవస్థానం నందు స్వస్తిశ్రీ చాంద్రమానేనా విశ్వ వసునామ సంవత్సర నిజ జ్యేష్ఠమాసం పంచమి తిది ఆశ్లేష నక్షత్రము అయిన ది.19.06.2026 అనగా శుక్రవారం ఉదయం 8 గంటలకు ఆలయంలో ఎంతో విశిష్టమైన లక్ష్మీ కుబేర పాశుపతి హోమం జరుగుచున్నది ఈ హోమం యొక్క విశిష్టత ఏమిటంటే ఈ హోమంలో పాల్గొనే వారికి వారి ఇంట పాడిపంటలు ధనధాన్యాలు అన్యోన్య దాంపత్యం అపార ధన వృద్ధి ఉద్యోగ వ్యాపారాల్లో అద్భుతమైన అభివృద్ధి జరుగును కావున ఈ హోమంలో పాల్గొను దంపతులు తమ పేర్లను ముందుగా ఆలయంలో సంప్రదించి వారి పేర్లను నమోదు చేసుకోగలరు ఎవశ్రీశ్రీ:9063232295

గమనిక: హోమంలో పాల్గొనే పుణ్య దంపతులకు పూజా సామాగ్రి ఆలయం వాళ్లు ఏర్పాటు చేశారు అంతేగాక హోమంలో పాల్గొనే దంపతులకు వారి కుటుంబ సభ్యులకు ఆలయ ప్రాంగణంలో మధ్యాహ్నం అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. పైడమ్మ దేవస్థానం,పెడన వారు తెలియజేశారు.

## హాస్టల్ పునః ప్రారంభం సందర్భంగా దోమల నివారణకు చర్యలు చేపట్టిన మండల వైద్య అధికారులు



**బాలయ పల్లి మండలం జూన11 మన మీ వార్త ప్రతినిధి :-** బాలాయపల్లి మండల కేంద్రంలోని పాఠశాలలు వేసవ సెలవులు ముగించుకొని పునః ప్రారంభిస్తున్న సందర్భంగా బాలాయపల్లి మండల కేంద్రంలోని బాలికల హాస్టల్ వసతి గృహములు, పునః ప్రారంభం కు ముందు విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మండల వైద్య అధికారులు బాలికల హాస్టల్ నందు మాలతీన్ డబ్ల్యు డి పి 25%ని దోమల నివారణ మందును ఫోకల్ స్ప్రేయింగ్ పిచికారి చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో బాలాయపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు డాక్టర్ లిఖిత, డాక్టర్ లియోనా, సిహెచ్ఓ నీరజ, సూపర్వైజర్ అనురాధ, సబ్ యూనిట్ అధికారి కె శ్రీనివాస్ రావు,, ఏఎన్ఎం ప్రసున్న, ఆరోగ్య కార్యకర్తలు,వెంకట రమణయ్య, చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి లీలావతి, హాస్టల్ వార్డెన్ చెంచులక్ష్మి,ఆశా వర్కర్స్, గీత, గోపమ్మ,, హాస్టల్ సిబ్బంది నిరీష, సులోచనమ్మ, వైద్య సిబ్బంది మరియు ఇతరులు పాల్గొన్నారు

## అగ్ని ప్రమాద బాధితులకు బీసీ సంక్షేమ సంఘం సహాయం

కృష్ణాజిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గూడవల్లి అధ్వర్యంలో



**పెడన జూన్ 11(మీ వార్త ప్రతినిధి)** పెడన మండలంలోని కాకర్లమూడి గ్రామంలో ఇల్లు దగ్ధం ఐన విషయం తెలిసిందే, ఈ సమాచారం మేరకు ఈరోజు కృష్ణా జిల్లా జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు గూడవల్లి కృష్ణార్జునరావు ,పెడన నియోజకవర్గ బీసీ సంక్షేమ అధ్యక్షులు వీరంకి శ్రీనివాసరావు,రాష్ట్ర కార్యదర్శి కాలేపు సూరిబాబు, ఙ వివిధ హోదాలో ఉన్న బీసీ సోదరులు కుటుంబ సభ్యుల పరామర్శించి అగ్నిప్రమాదం జరిగిన తీరని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గూడవల్లి కృష్ణార్జున మాట్లాడుతూ ఏ కారణం చేత ఇల్లు పూర్తిగా ఇల్లు అగ్నికి ఆహుతి ఐ కట్టుబట్టలతో ప్రాణాలు దక్కించుకున్నారు అని ఓదార్పు తెలియజేశారు. అనంతరం బీసీ సోదరులు నిత్యవసర వస్తువులుపంపిణీ, నగదు పంపిణీ చేసారు. అనంతరం పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ని కలిసి కాకర్ల మూడి గ్రామంలో అగ్నికాహుతైన ఉయ్యూరు సుబ్బారావు ఇల్లు గురించి ప్రస్తావించగా, అన్ని విధాల ప్రభుత్వం నుంచి వారికి సహాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా నాయకులు పరసా అమలేశ్వరరావు, జిల్లా కోశాధికారి పిచ్చుక ప్రసాదు జిల్లా నాయకులు షేక్ నజీర్ ,పెడన టౌన్ అధ్యక్షులు ఇనుమర్తి, శ్రీనివాసరావు టౌన్ గౌరవ అధ్యక్షులు సాంబశివరావు, మట్ట వెంకటేశ్వరరావు వేముల ప్రసాదు, బీసీ సోదరులకుఉక్కెం రాజా, కాకర్ల మూడి సర్పంచ్ పరసా కామేశ్వరరావు, పరసా శివకాంత్, లుక్కా కిరణ్ ,జోగి సుబ్బారావు పలువు గ్రామస్తులు పాల్గొన్నారు.

